సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేదీ: ఏప్రిల్ 29, 2022

**2021-22 సంవత్సరానికి కరెన్సీ మరియు ఫైనాన్స్ (RCF) పై నివేదిక**

భారతీయ రిజర్వ్ బ్యాంకు ఈరోజున కరెన్సీ మరియు ఫైనాన్స్ (RCF) 2021-22 సంవత్సరానికి సంబంధించిన నివేదికను విడుదల చేసింది. కోవిడ్ తదనంతరం స్థిరమైన పునరుద్ధరణను నెలకొల్పడం మరియు మధ్యస్థ కాలానికి పెరిగే వృద్ధి ధోరణిని పెంపొందించే సందర్భంలో, ఈ నివేదిక యొక్క థీమ్ "పునరుద్ధరణ మరియు పునర్నిర్మాణం" గ యున్నది. ఈ నివేదిక రిజర్వ్ బ్యాంకు అభిప్రాయాలను కాకుండా సహాయకారుల అభిప్రాయాలను ప్రతిబింబిస్తున్నది.

**ముఖ్యాంశాలు**

- నివేదికలో ప్రస్తావించిన సంస్కరణల బ్లూప్రింట్ ఆర్థిక పురోగతికి సంబంధించిన ఏడు చక్రాల చుట్టూ తిరుగుతుంటుంది, అవి మొత్తం డిమాండ్; మొత్తం సరఫరా; సంస్థలు, మధ్యవర్తి సంస్థలు మరియు మార్కెట్లు; స్థూల ఆర్థిక స్థిరత్వం మరియు విధాన సమన్వయం; ఉత్పాదకత మరియు సాంకేతిక పురోగతి; వ్యవస్థీకృత మార్పులు; మరియు ధారణీయత.
- భారత్ లో మధ్యకాలిక దేశపు స్థిరమైన GDP వృద్ధికి ఆచరణీయమైన రేంజి 6.5- 8.5 శాతం, ఇది సంస్కరణల బ్లూప్రింట్‌కు అనుగుణంగా ఉన్నది.
- ద్రవ్య మరియు ఆర్థిక విధానాలను సమయానుకూలంగా రీబ్యాలెన్స్ చేయడం ఈ ప్రయాణంలో మొదటి మెట్టు కావచ్చు.

- బలమైన మరియు స్థిరమైన వృద్ధికి ధరల స్థిరత్వం తప్పనిసరి అవసరం.
- భారతదేశ మధ్యకాలిక వృద్ధి అవకాశాలను సురక్షితంగా ఉంచడానికి, వచ్చే ఐదేళ్లలో ప్రభుత్వ సాధారణ రుణాన్ని GDPలో 66 శాతానికి తగ్గించడం చాలా ముఖ్యం.
- సూచించబడిన వ్యవస్థీకృత సంస్కరణలు ఏమంటే వ్యాజ్యం లేని ధరతక్కువ భూమికి యాక్సెస్‌ను పెంచడం; స్కిల్ ఇండియా మిషన్ ద్వారా విద్య మరియు ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయం మరియు కార్మికుల పనితనంను మెరుగుపరచడం; ఆవిష్కరణలు మరియు సాంకేతికతకు ప్రాధాన్యతనిస్తూ పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలను మెరుగుపరచడం; స్టార్టప్‌లు మరియు యునికార్న్‌ల కోసం అనుకూల వాతావరణాన్ని సృష్టించడం; అసమర్థతలను ప్రోత్సహించే సబ్సిడీల హేతుబద్ధీకరణ; మరియు హౌసింగ్ మరియు భౌతిక మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా పట్టణ సముదాయాలను ప్రోత్సహించడం.
- పారిశ్రామిక విప్లవం 4.0 మరియు నికరంగా-శూన్యం ఉద్గారాల లక్ష్యానికి కట్టుబడి ఉన్న మార్పులకు వ్యాపారం చేయడానికి రిస్క్ క్యాపిటల్‌కు తగిన ప్రాప్యతను అందించడం మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీ వాతావరణం కల్పించే విధాన పర్యావరణ వ్యవస్థ ఎంతైనా అవసరం.
- భారత్ వర్తమానపు మరియు భవిష్యత్తు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (FTA) చర్చలు ఎగుమతి మరియు దేశీయ ఉత్పాదక అవకాశాలను మెరుగుపరచడానికి భాగస్వామ్య దేశాల నుండి గుణీయనాణ్యత గల దిగుమతుల కోసం సాంకేతికత బదిలీ మరియు మెరుగైన వాణిజ్య నిబంధనలపై దృష్టి సారించవచ్చు.

**(యోగేశ్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2022-2023/130**